This Question Paper contains 4 Printed Pages.

22T(A)

SOCIAL STUDIES, Paper - II

(Contemporary World and India)

(Telugu version)

Parts A and B

Time : 2 hrs. 45 min.] ***[Maximum Marks : 40***

సూచనలు :

1. మీకివ్వబడిన 2 గం॥ 45 ని॥ల సమయంలో 15 ని॥ల సమయం ప్రశ్నపత్రం చదివి, అవగాహన చేసుకోవడానికి కేటాయించబడినది.
2. మీకిచ్చిన సమాధాన పత్రంలో ***Part 'A'*** కు చెందిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
3. ***Part 'B'*** కు చెందిన ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నపత్రంలో సూచించిన స్థలంలో రాసి ***Part 'A'*** కు చెందిన సమాధాన పత్రానికి జతపరచండి.
4. ***Part 'A'*** లో మూడు సెక్షన్లు *I, II, III* ఉన్నాయి.
5. సెక్షన్ - *III* లోని ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసులుబాటు *(Internal choice)* కలదు.
6. మీకివ్వబడిన ప్రపంచ పటమును ***Part 'A'*** సమాధాన పత్రానికి జతచేయండి.

Part - A

Time : 2 hrs. 15 min. ***Marks : 35***

SECTION - I

7×1=7

సూచనలు :

(i) **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు రాయండి

(ii) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.

(iii) ప్రతి ప్రశ్నకు 1 నుండి 2 వాక్యాలలో సమాధానం రాయండి.

1. నైజీరియాలో పౌరయుద్ధం ఎందుకు మొదలయ్యింది?

2. "సార్వజనీన ఓటుహక్కు" అనగా నేమి?

3. 73వ రాజ్యాంగ సవరణ గురించి రాయండి.

★ **కింది పట్టికను పరిశీలించి 4, 5 ప్రశ్నలకు జవాబులు రాయండి.**

2014 తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు

క్ర. సం.	పార్టీ పేరు	గెలిచిన అసెంబ్లీ స్థానాలు	గెలిచిన పార్లమెంట్ స్థానాలు
1.	T.R.S.	63	11
2.	కాంగ్రెస్ పార్టీ	21	2
3.	T.D.P.	20	2
4.	ఇతరులు	15	2
	మొత్తం	119	17

4. 15 కంటే ఎక్కువ అసెంబ్లీ స్థానాలను గెలుచుకున్న ఏవైనా రెండు పార్టీల పేర్లు రాయండి.

5. 2014 ఎన్నికలలో T.R.S. పార్టీ ఎక్కువ స్థానాలు ఎందుకు గెలిచింది?

★ **క్రింది పటాన్ని పరిశీలించి 6, 7 ప్రశ్నలకు జవాబులు రాయండి.**



6. పై పటం దేనిని గురించి తెలియజేస్తుంది?

7. యునైటెడ్ కింగ్‌డమ్‌ను 'ద్వీపం' అని ఎందుకు అంటారు?

SECTION - II

6×2=12

సూచనలు : (i) **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

(ii) ప్రతి ప్రశ్నకు **రెండు** మార్కులు.

(iii) ప్రతి ప్రశ్నకు 4 నుండి 5 వాక్యాలలో సమాధానాలు రాయండి.

8. ఖండాంతర ఆఫ్రికా వాదం గురించి వివరించండి.

9. ప్రాంతీయ పార్టీకి, జాతీయ పార్టీకి గల తేడాలు రాయండి.

10. సామాజిక మార్పుకు దోహదం చేసే రాజ్యాంగ అంశాలను పేర్కొనండి.

11. పెద్ద మనుషుల ఒప్పందంలోని ఏవేని నాలుగు అంశాలను పేర్కొనండి.

12. తెలంగాణ ఉద్యమంలోని ఏ నిరసన రూపాలు నీకు నచ్చాయి? ఎందుకు?

13. మీ నియోజక వర్గ ఎన్నికల్లో జరిగిన అక్రమాలను తెలియజేస్తూ సంబంధిత అధికారికి లేఖ రాయండి.

SECTION - III

4×4=16

సూచనలు : (i) **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

(ii) ప్రతి ప్రశ్నకు **నాలుగు** మార్కులు.

(iii) ప్రతి ప్రశ్న నుండి అంతర్గతంగా ఒకదానిని ఎన్నుకొని సమాధానం రాయండి.

(iv) ప్రతి ప్రశ్నకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.

14. ఈ క్రింది పేరాను చదివి, మీ అభిప్రాయం రాయండి.

1990 ల నుంచి 'ప్రపంచీకరణ', 'నయా ఉదారవాదం' అన్న పేర్లతో సంభవిస్తున్న ప్రపంచ వ్యాప్త ఆర్థిక, రాజకీయ మార్పుల వల్ల ఎటువంటి సదుపాయాలు లేని ప్రజల జీవితాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. గిరిజన ప్రజలు, పేద రైతులు, భూమి లేని కార్మికులు, మహిళలు, అవ్యవస్థీకృత రంగంలో పనిచేస్తున్న పట్టణ పేదలు, పారిశ్రామిక కార్మికులు అందరి కంటే తీవ్రంగా ప్రభావితమయ్యారు. ఇటువంటి ప్రజలలో ఎక్కువ మందికి పాఠశాల చదువు, సరైన పోషకాహారం, వైద్యం అందుబాటులో లేవు.

(లేదా)

ఈ క్రింది పేరాను చదివి, మీ అభిప్రాయం రాయండి.

20వ శతాబ్దం ముగింపులో భారతదేశం ప్రపంచ మార్కెట్‌లోకి లాగబడింది. ఈ భారతదేశంలో ఒక వైపున జనాభాలోని వివిధ వర్గాల గొంతులు వినిపించే ప్రజాస్వామ్యం విలసిల్లుతోంది. ఇంకోవైపున ప్రజలను విభజించే, మతపర రాజకీయ సమీకరణల వల్ల సామాజిక శాంతికి ముప్పు పొంచి ఉంది. యాభై ఏళ్ళకు పైగా అది కాలపరీక్షకు నిలబడింది. ఎంతో కొంత స్థిర ఆర్థిక పరిస్థితిని సాధించింది. ప్రజాస్వామిక రాజకీయాలు బలంగా వేళ్లూనుకున్నాయి. తీవ్ర పేదరికాన్ని, కులాలు, మతాలు, ప్రాంతాలు, స్త్రీ-పురుషుల మధ్య తీవ్ర అసమానతల్ని అది ఇంకా పరిష్కరించలేదు.

15. క్రింది బార్ గ్రాఫ్‌ని పరిశీలించి, విశ్లేషణ చేయండి.



(లేదా)

క్రింది పట్టికను పరిశీలించి, సంకీర్ణ ప్రభుత్వాల ధోరణిని విశ్లేషించండి.

సంకీర్ణ ప్రభుత్వాల ధోరణి : 1989 –2004

క్ర. సం.	సంకీర్ణ ప్రభుత్వం	కాలం	అధికారంలో ఉన్న పార్టీలు	మద్దతునిచ్చిన పార్టీలు
1.	నేషనల్ ఫ్రంట్	1989–90	JD, DMK, AGP, TDP, JKNC	CPM, CPI, BJP
2.	యునైటెడ్ ఫ్రంట్	1996–98	JKNC, TDP, TMC, CPI, AGP, DMK, MGP	CPM
3.	నేషనల్ డెమొక్రటిక్ అలయెన్స్	1998–2004	JDU, SAD, TMC, AIADMK, JKNC, BJD, శివసేన	TDP

16. ప్రస్తుత పరిస్థితులలో భారతదేశం, పొరుగు దేశాలతో మంచి స్నేహ సంబంధాలు నెలకొల్పుటకు తగు సలహాలు రాయండి.

(లేదా)

ప్రపంచ శాంతికి విఘాతం కలిగించే ప్రస్తుత పరిస్థితులను వివరించండి.

17. ఈ క్రింది వాటిని మీకివ్వబడిన ప్రపంచ పటంలో గుర్తించండి.

(A) పాకిస్తాన్ (B) స్వీడన్

(C) రష్యా (D) బాండుంగ్ సమావేశం జరిగిన దేశం

(లేదా)

1. నైజీరియా 2. బంగ్లాదేశ్

3. పాలస్తీనా 4. గ్రీన్‌పీస్ ఉద్యమం ప్రధాన కార్యాలయం గల దేశం